క్లుప్తంగా...

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత



మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీకి చెందిన జి.రత్న కుమారి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యుడు శ్రీరాములు ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి పథకానికి సిఫారసు చేయటంతో ఆదివారం రూ.2.50లక్షల ఎల్‌ఓసీ మంజూరు అయ్యింది. దాన్ని రామకృష్ణారెడ్డి, శ్రీరాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంతరావు, నాయకులు జయరాజ్, శ్రావణ్‌కుమార్, లతగౌడ్, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం



సీపీఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి రాజుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

రాజేంద్రనగర్: సీపీఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి డి.రాజుకు అంతర్జాతీయ విమానాశ్రయంలో సీపీఐ నాయకులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ బహిరంగ సభలో పాల్గొనడానికి వచ్చిన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజును శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రమంలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, రాజేంద్రనగర్ నియోజకవర్గం కో కన్వీనర్ వనంపల్లి జైపాల్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు దద్దునాయక్, నర్రగిరి, ఆర్.యాదగిరి, ఎండీ షకీల్, గడ్డం జంగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.క్రాంతి తదితరులున్నారు.



శంషాబాద్ బస్టాండ్ వద్ద..



కాళీమందిర్‌లో.. మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చనజయప్రకాష్, శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జీవన్‌దాస్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మోహన్‌రావు, మనోహర్, సూర్యప్రకాష్‌రెడ్డి, రామకృష్ణ, దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో...

జాతీయ సమైక్యతా దినోత్సవం పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, ప్రీతమ్‌రాజ్, జాన్‌పాల్, రాజుగౌడ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో..

శంషాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. బస్టాండ్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, గణేష్‌గుప్తా, కౌన్సిలర్లు అమృత, వెంకటేష్ పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలం రిజిస్ట్రార్ వెంకటరమణ తెలంగాణ విలీనం కోసం జరిగిన పోరాటాలను ఉద్యమాలను ఆయన గుర్తు చేశారు.

కాళీమందిర్‌లో..

బండ్లగూడ: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించారు. కాళీమందిర్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్‌గౌడ్ పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో..

మైలార్‌దేవ్‌పల్లి: జాతీయ సమైక్యతా దినోత్సవంలో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మెఫిల్ హోటల్ సమీపంలో వేడుకలు నిర్వహించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

'విజయభేరి'కి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



తుక్కుగూడ బహిరంగసభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు



నార్సింగి నుంచి పార్టీ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న నాయకులు

మణికొండ: తక్కుగూడ కేంద్రంగా ఆదివారం సాయంత్రం జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షుడు జితేందర్, అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్, పీసీసీ సభ్యుడు ముంగి జైపాల్‌రెడ్డి, ఖానాపూర్ కౌన్సిలర్ జి.అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మణికొండ, కోకాపేట, ఖానాపూర్ తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సైతం తరలివెళ్లారు.

రాజేంద్రనగర్ డివిజన్ నుంచి..

రాజేంద్రనగర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి బహిరంగ సభకు రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బుద్వేల్ చౌరస్తా నుంచి పార్టీ నాయకు లు పంబాల జనార్ధన్, పెండ్యాల శ్రీధర్, దాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తుక్కుగూడకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియాగాంధీకు రానున్న రోజుల్లో ప్రజలు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని విజయం సాధించేలా ఆశీర్వదిస్తారన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SHADNAGAR, RANGAREDDY DISTRICT
:: T.S. AT :: SHADNAGAR
O.S. No. 444 of 2022
NOTICE

Between :
Smt.G.Sharada ... Plaintiff
AND
1. K.V.V.S. Mallikarjun Rao and 2 others ... Defendants.

To,
D.3, Unathi Suresh S/o. U. Ganapathi, Aged About 42 years, R/o.H.No. 5-3-68/16/14/4, Venkateshwar Colony, Near Budvel Railway Station, Kattedan, Rajendranagar, Rangareddy district, T.S.

Whereas the plaintiffs have instituted the above suit against you for declaration of title and consequential injunction and the same is posted for your appearance on 19.10.2023.

Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10.30 a.m. either person or through an advocate on the said suit date, otherwise, the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court)
Sd/-
Counsel for the Plaintiff,
M/s. Chindam Anjaneyulu, T. Daveed, K. Prabhakar, Advocates,
H.No. 17-1-383/51, Surya Apartments, Flat No.103, Vinaynagar Colony, Saidabad, Hyderabad-59
Issued on18.09.2023. Mobile No.: 9440519520

వ్యక్తి అదృశ్యం



హన్మంతు

శంషాబాద్ రూరల్: పని కోసం ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ననాజీపూర్‌కు చెందిన బండారి హన్మంతు(37) ఈనెల 15న బహదూర్‌పూరలోని జూపార్కులో పనికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. జూపార్కులో పనికి కూడా వెళ్లలేదు. అన్ని చోట్ల వెతికినా కుటుంబ సభ్యులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛతతోనే మంచి జీవితం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి

మణికొండ: మన పరిసరాలను ఎంత స్వచ్ఛంగా ఉంచుకుంటామో మన జీవితం అంత ఆరోగ్యంగా ఉంటుందని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, టీవీ నటుడు ప్రభాకర్ పేర్కొన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో భాగంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మన కాలనీలు, వార్డులు, మున్సిపాలిటీని స్వచ్ఛతలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి కార్మికునితోపాటు కౌన్సిలర్‌లు, పౌరులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో బృందాలుగా ఏర్పాటు చేసి వారితో పాటు చెరువు పరిసరాల్లో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్‌లు జి.శివారెడ్డి, ఉషారాణి, డీఈ నరసింహారాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, స్వచ్ఛ గండిపేట అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

శంషాబాద్ రూరల్: మున్సిపల్ పరిధిలోని వివేకానంద కాలనీలో వినాయక చవితి పురష్కరించుకుని హిందూ వికాస్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి ప్రతిమలను పూజించి పండగ జరుపుకోవాలన్నారు. మాజీ సర్పంచు గణేష్‌గుప్తా, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, స్థానికులు సబ్జిరాజు, పృథ్వీ పాల్గొన్నారు.

మధుబన్ కాలనీలో..

మైలార్‌దేవ్‌పల్లి: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మధుబన్ పొదుపు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఆదివారం మధుబన్ కాలనీలో సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మధుబన్ కాలనీలో విగ్రహాలను పంపిణీ చేస్తున్న సంఘం సభ్యులు

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

అత్తాపూర్: వినాయక చవితి పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి అన్నారు. ఆదివారం గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. నిమజ్జన సమయాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారన్నారు. ఎస్సైలు నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి వెల్లడించారు.





ఘనంగా విశ్వకర్మ జయంతి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాఘవేదర్‌చారి అధ్యక్షతన బుద్వేల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో 18 కులాలు గుర్తించి వారిని విశ్వకర్మలుగా కులవృత్తులు గుర్తించి విశ్వకర్మలకు 13 వేల కోట్ల రూపాయలు కేంద్రం నిధులు కేటాయించి ప్రొత్సహిస్తుందన్నారు. మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఎస్.జగన్, బాలకృష్ణ, రవి, మల్లేష్, వేణుగోపాల్, మోహన్, భాస్కర్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, నవీన్, హరి పాల్గొన్నారు.



కాటేదాన్‌లోని విరాట్ విశ్వకర్మ ఆలయంలో యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

కాటేదాన్‌లో..

మైలార్‌దేవ్‌పల్లి: విశ్వసృష్టికర్త శ్రీ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాటేదాన్ శాంతినగర్‌లోని శ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విరాట్ రామకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో విశ్వకర్మ పతాకావిష్కరణ, ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగాచారి, శ్రీనివాసచారి, మాధవచారి, వెంకటస్వామిచారి, జ్ఞానేశ్వర్‌చారి, రమేష్‌చారి పాల్గొన్నారు.



బుద్వేల్‌లో విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న బీజేపీ నాయకులు

తెలంగాణ విమోచన దినోత్సవం



తేజస్వీనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాచూరి రాజశేఖర్

అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్ పరిధిలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్‌లోని లాలా లజపత్‌రాయ్ శక్తి కేంద్రం తేజస్వీనగర్ ఇన్‌చార్జి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం రాచూరి రాజశేఖర్ మాట్లాడుతూ.. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిపించారన్నారు. నిజాం రజాకార్ల దౌర్జన్యాలకు అనేక మంది బలయ్యారన్నారు. రామమూర్తి, యాదయ్య, రంధీర్‌సింగ్, ఆంకుర్, బన్సల్, దుర్గప్రసాద్, రఘునందన్, సంతోష్‌శర్మ, మునిందర్, నవీన్ అగర్వాల్, డాక్టర్ రమేష్, హనుమాన్‌దాస్, సీతారామాంజనేయులు, ప్రశాంత్, మంకర్, సత్యనారాయణ అగర్వాల్, సంతోష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

హైదర్‌గూడలో..

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదర్‌గూడ చౌరస్తా, సర్దార్ వల్లబాయ్ పటేల్ చౌరస్తాలో జాతీయ జెండాలను ఎగరవేశారు.

నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

అత్తాపూర్: భారతదేశ ప్రజల అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మహిళా నాయకురాలు ఉమామహేశ్వరిరెడ్డి వెల్లడించారు. ఆదివారం హైదర్‌గూడలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేట్ కట్ చేసి స్థానిక పిల్లలకు, ప్రజలకు పంచిపెట్టారు. చంద్రశేఖర్‌శర్మ, గుమ్మకొండ నాగిరెడ్డి, డాక్టర్ కొంరెడ్డి కొండల్‌రెడ్డి, మీనాకుమారి, దేవిష్, కుషుబు పాల్గొన్నారు.

గణనాథుడి పూజలకు వేళాయె..



మణికొండ పంచవటి కాలనీలో..

మణికొండ: తొలిపూజలు అందుకునే గణనాథుడికి చేసే పూజలకు ప్రజలంతా సిద్ధమయ్యారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో వినాయకుడికి సోమవారం వినాయక చవితిని పురస్కరించుకుని నవరాత్రుల పాటు పూజలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జంట మున్సిపాలిటీల పరిధిలోని అనేక కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లు, కూడలిలు, గృహాలలో గణపతిని ప్రతిష్ఠించి పూజలు చేసేందుకు అవసరమైన విగ్రహాలు, పత్రి, పూజా సామగ్రిని మండపాల నిర్వాహకులు, ప్రజలు కొనుగోలు చేశారు. ఆదివారం వినాయక ప్రతిమలు, పూజా సామగ్రిని అమ్మే దుకాణాలు వెలియటంతో వాటి వద్ద ప్రజలు అవసరమైన వాటిని కొనుగోలు చేశారు. సోమవారం ఉదయమే తమ గృహాలు, మండపాలను సిద్ధం చేసుకుని పూజలను ప్రారంభించనున్నారు. శనివారం నుంచే మండపాలకు బడా వినాయకులను తీసుకుని వచ్చారు. వినాయకులతో పాటు మండపాలను అందంగా తీర్చిదిద్దారు. హెచ్ఎండీఏ, ఇతర సంస్థల వారు ఆదివారం రెండు మున్సిపాలిటీల పరిధిలో పెద్ద ఎత్తున మట్టి వినాయకులను పంపిణీ చేశారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230